హెచ్ఐవీ నిర్మూలనలో యువతే కీలకం

డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 1: జిల్లాను హెచ్ఐవీ రహిత జిల్లాగా మార్చడంలో యువత పాత్ర ఎంతో కీలకమని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బీ కళావతిబాయి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుంచి ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల వరకు ఆదివారం ర్యాలీ జరిగింది. దీనిని డీఎంహెచ్‌వో జెండాఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులంతా క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకున్నట్లయితే ఫలితాలు మెరుగ్గా ఉంటాయన్నారు. అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ.. హెచ్ఐవీ బారిన పడకుండా యువత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ జయకుమార్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ కళావతిబాయి

పెనుబల్లి : రింగ్‌సెంటర్ వద్ద ఆరోగ్య సిబ్బంది మానవహారం

ఆరోగ్యమే ముద్దు.. ఎయిడ్స్ వద్దు

పెనుబల్లి, డిసెంబర్ 1 : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం లంకపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పెనుబల్లి జడ్పీహెచ్ఎస్ నుంచి వీఎం బంజర రింగ్‌రోడ్డు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, రింగ్‌సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. డాక్టర్ సీహెచ్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హెచ్ఐవీ సోకినా సాధారణ జీవితం గడపవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో లంకపల్లి పీహెచ్‌సీ సిబ్బంది హెచ్ఈవో శ్రీనివాస్, పీహెచ్ఎన్ సుగుణదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బీ.నాగేశ్వరరావు, ఎంపీహెచ్ఏ కరీముల్లా, రవి, ఏఎన్ఎంలు మంగతాయారు, నాగమణి, బేగం, రాణి, కృష్ణకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మధిర, డిసెంబర్ 1 : ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ పృథ్వీరాజ్ అన్నారు. మధిర పట్టణంలో తెలుగుతల్లి విగ్రహం, ఎన్టీఆర్ బొమ్మ వద్ద ఉన్న అడ్డా కూలీలకు అవగాహన కల్పించారు. హెల్త్‌ఆఫీసర్ వీ.వెంకటేశ్వర్లు, లంకా కొండయ్య, శ్రీనివాస్, రత్న, వలంటీర్లు పాల్గొన్నారు.

సంధ్యకు ఉత్తమ సేవా అవార్డు

మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పీపీయూనిట్‌లో సంపూర్ణ వైద్య సేవలు అందిస్తున్న సీనియర్ ఏఎన్ఎం పంతంగి సంధ్యకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ తరపున ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలలో జరిగిన సభలో డీఎంహెచ్‌వో కళావతిబాయి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వైరాటౌన్, డిసెంబర్ 1 : వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీ మహమ్మారి ఒకసారి శరీరంలో ప్రవేశిస్తే మనిషి ప్రాణం తీసేంత వరకు విడిచిపెట్టదన్నారు. అయితే హెచ్ఐవీ ఉన్నవారిని ముట్టుకోవడం, మాట్లాడటం, స్నేహం చేయడం, కలిసి భోజనం చేయడం ద్వారా రాదని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పీవో లింగారావు, అధ్యాపకులు వేణు, నరేంద్ర, చైతన్య, స్పందన, రామకృష్ణ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, డిసెంబర్1 : ఎస్వీ అకాడమీ ప్రజా విజ్ఞానికేతన్‌లో కిండిల్‌రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సొసైటీ అధ్యక్షురాలు వీ.అనూష మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని ఛేధిస్తాం– ఎయిడ్స్‌ను అరికడదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం సతీష్‌కుమార్, డైరెక్టర్లు మిరియాల శ్యాంప్రసాద్, ఎర్రబోలు నాగేశ్వరరావు, సొసైటీ సభ్యులు కనకవల్లి రమ్య, కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మధిర : అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పృథ్వీరాజ్

వైరాటౌన్ : ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం : విద్యార్థులకు కరపత్రాలు అందిస్తున్న సభ్యులు

టేకులపల్లిలో లక్ష దీపోత్సవం

శివుడికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

పెనుబల్లి, డిసెంబర్ 1 : కార్తీకమాసం సందర్భంగా మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం రాత్రి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. లక్ష దీపోత్సవం, శివుడికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 1 : మండలంలోని బచ్చోడులో రైతులు ఆరబెట్టిన వరి రాశులను అఖిలపక్ష నాయకుల బృందం ఆదివారం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చోడులో అనేకమంది రైతులు కల్లాలో వడ్లను ఆరబెట్టి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. బచ్చోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు జక్కుల యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సీపీఐ(ఎంఎల్ న్యూడమోక్రసీ) మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, రైతు సంఘం నాయకులు తుళ్లూరి నాగేశ్వరావు, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

బచ్చోడులో వరిరాశులను పరిశీలిస్తున్న అఖిలపక్షం నాయకులు

ముగిసిన జిల్లా స్థాయి టీటీ పోటీలు

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 1: ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్(టీటీ) పోటీలు ఆదివారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ముగిశాయి. విజేతలకు బహుమతులను జిల్లా క్రీడల అధికారి సునీల్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్‌కుమార్ ప్రదానం చేశారు.

క్రీడాకారులతో అధికారులు, అసోసియేషన్ బాధ్యులు

పత్తి వ్యాపారులకు నోటీసులు

కారేపల్లి, డిసెంబర్ 1 : లైసెన్స్‌లు లేకుండా పత్తి కొనగోలు చేస్తున్న వ్యాపారులకు ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు శనివారం నోటీసులు జారీ చేశారు. వ్యాపారుల వద్ద ఉన్న కాటాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు పత్తి వ్యాపారులతో సమావేశమై లైసెన్స్‌లు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరించారు. కారేపల్లి మండల వ్యాప్తంగా 10 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సీసీఐ సిబ్బంది నరేష్, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, మధు, హరికృష్ణ, మోహన్‌రావు, రంజిత్, చందర్, పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

పెనుబల్లి, డిసెంబర్ 1 : మండలంలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన పడిగాల సత్యనారాయణ ఆదివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ ఎంతసేపటికీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. చెరువు గట్టు మీద చెప్పులు, షట్టర్ కనిపించడంతో గాలింపు చేపట్టగా సత్యనారాయణ మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఐదేళ్ల బాలుడు మృతి

సత్తుపల్లి, డిసెంబర్ 1 : గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలుడు అక్కడికక్కడే మృతిచెందగా బాలికతోపాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున సత్తుపల్లి శివారులో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన ఊకే రాజు, స్వరూప దంపతులకు కుమారులు దీక్షిత్, యశ్వంత్(4) ఉన్నారు. వీరితోపాటు రాజు స్నేహితులైన రాజమండ్రికి చెందిన ప్రసాద్, ఒరిస్సాకు చెందిన ప్రదీప్ కుటుంబాలతో సహా కలిసి ద్వారకాతిరుమల వెళ్లాలని నిర్ణయించుకున్నారు. సత్తుపల్లి శివారు మహాలక్ష్మి క్యాంపు కార్యాలయం సమీపంలో ముగ్గురు స్నేహితులు కుటుంబసభ్యులతో కలిసి రోడ్డుపక్కన నిల్చొని ఉండగా ఖమ్మం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో యశ్వంత్(4) అక్కడికక్కడే మృతిచెందగా ప్రసాద్‌కు, ప్రసాద్ కుమార్తె నిఖితకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఊకే యశ్వంత్(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 1 : మండల పరిధిలోని సింగరేణి ఓసీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన రామకృష్ణ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సింగరేణి ఓసీ వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నగరంలో లారీ బీభత్సం

మామిళ్లగూడెం, డిసెంబర్ 1: ఖమ్మం బైపాస్ రోడ్డు మీదుగా కోదాడ వైపు ఆదివారం అతి వేగంగా వెళ్తున్న యాష్ ట్యాంకర్ లారీ బీభత్సం సృష్టించింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాలు.. అతి వేగంగా వెళ్తున్న ఈ లారీ, కొత్త బస్‌స్టాండ్ సమీపంలో అదుపు తప్పి, రోడ్డు పక్కనున్న విద్యుత్ స్థంభాన్ని ఢీ కొంది. స్థంభం దెబ్బతిన్నది. ప్రాణ నష్టం జరగలేదు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్‌డీలర్‌కు నివాళి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 1 : మండలంలోని జూపెడలో రేషన్‌డీలర్ బొల్లికొండ హనుమంతు(85) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండల డిప్యూటీ తహసీల్దారు నర్సింహారావు, పలు గ్రామాల డీలర్లు హనుమంతు మృతదేహం వద్ద నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సత్తుపల్లిటౌన్ : బహుమతులు అందజేస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లిటౌన్ : వన భోజనాల్లో మహిళల ఆటలు

ఖమ్మంరూరల్ : దామోదర్‌రావుకు సన్మానం

రఘునాథపాలెం : మాట్లాడుతున్న మదన్‌మోహన్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా వన భోజనాలు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 1 : ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఆదివారం పలుచోట్ల వన భోజనాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. సత్తుపల్లిలో ఆర్టీసీ డిపో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలు చేశారు. డీఎం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

సంఘం ఐక్యతతో అనేక ప్రయోజనాలు

మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 1 : పద్మనాయక వెలమ అసోసియేషన్ ఎల్లప్పుడూ ఐక్యంగా ఉండాలని, సంఘం ఐక్యతతోనే అనేక ప్రయోజనాలు ఉంటాయని మాజీ మంత్రి జగలం ప్రసాదరావు అన్నారు. ఆదివారం మద్దులపల్లి గ్రామ పరిధిలోని ఎస్ఆర్‌నగర్‌లోని పద్మనాయక వెలమ అసోసియేషన్ స్థల ప్రాంగణంలో జిల్లా సంఘం అధ్యక్షుడు సాగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వన సమారాధన సంబురంగా జరిగింది. జలగం ప్రసాదరావు, టెక్‌వ్యూ కంపెనీ ఫౌండర్, చైర్మన్ గుమ్మడపు దామోదర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమంలో పద్మనాయక వెలమ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామడుగు సీతారామారావు, కోశాధికారి పైడిమర్రి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు సురేష్‌బాబు, గోనా శ్రీలత, పంచినేని శిరీష, గుడిపుడి ప్రభాకర్‌రావు, సుమతి, రమేశ్, అరుణాకర్‌రావు, వాసుదేవరావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం : మాట్లాడుతున్న పోటు రంగారావు

వనాల్లో జనాలు..!

రఘునాథపాలెం, డిసెంబర్ 1: కార్తీక మాసం చివరి రోజయిన సోమవారం వనాల్లోకి జనాలు తరలి వెళ్లారు. ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించే కృషిలో భాగంగా, కుల మతాలకు అతీతంగా 'జన భోజనాల'ను సీపీఐ–ఎంఎల్ (మాస్ లైన్) ఆదివారం ఖమ్మంలోని మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహించింది. ఈ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, విద్యావంతుల వేదిక నాయకుడు అంబటి నాగయ్య, మాజీ మావోయిస్టు జంపన్న, స్పర్శ అద్యయన వేధిక బాధ్యుడు స్పర్శ భాస్కర్ మాట్లాడారు. ప్రజల మధ్య కుల–మత వైరుధ్యాలను పెంచడం ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. దీనికి వ్యతిరేకంగా, ప్రజలంతా ఐక్యంగా నిలవాలన్న ఆకాంక్షతో 'జన భోజనాల'ను నిర్వహించినట్లు చెప్పారు. క్రీడాపోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటేశ్వర్లు, పుల్లయ్య, అశోక్, శిరోమణి, ఝాన్సీ, లక్ష్మణ్, హనుమంతరావు, ఆజాద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

రఘునాథపాలెం, డిసెంబర్ 1: నగరంలోని గొల్లగూడెం రోడ్డులోగల పొదిల వెంకటేశ్వర్లు మామిడి తోటలో ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణుల వన సమారాధన ఆదివారం జరిగింది. విశ్వ విశ్వకర్మ జెండాను బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, ఉపాధ్యక్షులు వెగ్గళం శ్రీనివాసరావు, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంథోట సోమేశ్వరాచారి, కోశాధికారి వెగ్గళం వెంకటేశ్వర్లు, నగర ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు, నాయకుడు కొమరగిరి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో..

రఘునాథపాలెం, డిసెంబర్ 1: ఖమ్మం గొల్లగూడెం రోడ్డు లోగల చెరుకూరి తోటలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన జరిగింది. చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వనసమారాధన నిర్వాహక కమిటీ జిల్లా గౌరవ సలహాదారు తంగెళ్లపల్లి శ్రీను, జిల్లా అధ్యక్షుడు కణతాల నర్సింహారావు, నాయకులు కండ్రాతి వెంకటేశ్వర్లు, పంతంగి వెంకటేశ్వర్లు, రవికుమార్, కోటేశ్వరరావు, బుచ్చిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మామిళ్లగూడెం, డిసెంబర్ 1: ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆత్మీయ సమేళనం, వన సమారాధన ఆదివారం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో జరిగాయి. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, అసోసియేషన్ అధ్యక్షురాలు హిమబిందు, కార్యదర్శి హనుమంతరావు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు గోపా, గౌడ నాయకులు

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 1: రాష్ట్ర గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) ఆధ్వర్యంలో హైదరాబాద్ జరిగిన కార్తీక వన భోజనాలకు గోపా, గౌడ సంఘం జిల్లా నాయకులు ప్రత్యేక బస్సులో వెళ్లారు. వీరిలో అమరగాని వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ఉన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మాట్లాడుతున్న పారుపల్లి నాగేశ్వరరావు

మధిర, డిసెంబర్ 1 : ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మధిర టీఎస్‌యూటీఎఫ్ 11వ మహాసభ మండల అధ్యక్షుడు ఎ.వినోదరావు అధ్యక్షతన స్థానిక టీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కాలయాపన తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 14, 15 తేదీల్లో సత్తుపల్లిలో జరిగే జిల్లా 6వ విద్యా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, షేక్ నాగూర్‌వలీ, రంజాన్, ఉద్దండుషరీఫ్, వీరయ్య, ఆంజనేయులు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు

వైరాటౌన్, డిసెంబర్ 1 : ఒక వ్యక్తిగా చేసే సేవ కన్నా సంఘటితంగా చేసే సేవ విస్తృతంగా చేయవచ్చని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సాయిబాబా మందిరంలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల విస్తరణకు సభ్యులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీటెక్ విద్యార్థినికి లాప్‌టాప్, ఆటో కార్మికుడు నాగుల్‌మీరాకు రూ.12,500 సాయం అందించారు. సమావేశంలో శ్యామ్‌బాబు, పూర్ణచంద్రరావు, ఉపేంద్రరావు, లగడపాటి ప్రభాకర్, రమేష్, రాంగోపాల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

కొణిజర్ల, డిసెంబర్ 1 : మండలంలోని ఎల్లన్ననగర్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం ఖమ్మం జిల్లా నాయకుడు గోగుల సోములు మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలో జరిగే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో లాల్‌సింగ్, బాసు, కృష్ణ, నరసింహారావు, పోచ్చయ్య, రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఐద్వా మండల కమిటీ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న రమణ

కొణిజర్ల, డిసెంబర్ 1 : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కొణిజర్ల మండల కమిటీ సమావేశం ఆదివారం కొణిజర్లలో పూలమాల సరోజిని అధ్యక్షతన నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. మహిళలపై హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. తాళ్లపల్లి విజయ, పద్మ, పద్మతిలకం, హేమలత, రత్నకుమారి పాల్గొన్నారు.

జాల బక్కయ్యకు నివాళి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 1 : మండలంలోని బందపల్లిలో కమ్యూనిస్టు జాల బక్కయ్య(60) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, బండి రమేష్ తదితరులు బక్కయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీను, నర్సయ్య, నాగేశ్వరరావు, రమేష్, రవి, మంగపతి, లింగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం, డిసెంబర్ 1 : ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు 'తిరిగి ఉపయోగించగల్గిన శక్తి వనరులు' అనే అంశంపై ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బీ.మురళీమోహన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సీలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ప్రకృతి వైద్యుడు రామచంద్రం

రఘునాథపాలెం, డిసెంబర్ 1: ఖమ్మంలోని పుల్లంఖండం టవర్స్‌లో ఆదివారం 'ప్రకృతి వైద్యం'పై అవగాహన సదస్సును ప్రకృతి వైద్యుడు రామచంద్రం నిర్వహించారు. పుల్లంఖండం టవర్స్ అధినేత పిబి.శ్రీరాములు, సిద్ధార్థ యోగా విద్యాలయం మాస్టర్ కోదండరావు, తన్నీరు వెంకన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.